


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ముస్లింల భద్రతకు
**నాదీ బాధ్యత** 3
ఇఫ్తార్ విందులో చంద్రబాబు



69
కౌంట్‌డౌన్
**కామెంట్రీ**



పిఠాపురం సీటు దక్కింది కనుక
-వంగా గీత నోట జగన్ భజన
తారాస్థాయిలో వినిపిస్తోంది.
ఎవరెన్ని కుట్రలు చేసినా పిఠాపురం
పీఠం తనదేనంటూ
ఆశల పల్లకిలో విహరిస్తోంది వంగా గీత.

సీటిచ్చిన జలగన్నే
గీతవ్వకు గురువంట!
పిఠాపురం జనం తనను
పీఠంపై నిలుపునంట!!

ఆ ఇంటా ఈ ఇంటా
ప్రతి ఇంటా గీతేనట!
ఆశమీరి చెబుతోంది..
పవనుపైన గెలుమనంట!!

ఏ మాటకు ఆ మాటే
గీత భలే చమత్కారి!
ఏ ఎండకు ఆ గొడుగు
పట్టగలదు జగన్నారి!!

మాటలంత సులువుగాదు
జనసేనపై గెలుపు..!
జగనుకైన.. గీతకైన
త్వరలోనే కనువిప్పు!!

-మహాదేవ

# ఇంటివద్దకే రూ.4 వేల పెన్షన్

- అధికారంలోకి రాగానే అమలు చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన
- ఆంక్షలు, బాదుడు లేని సంక్షేమం అందిస్తాం

2

- వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎవరి ఆస్తులకూ రక్షణ లేదు
- కుప్పంలో లక్ష మెజారిటీ లక్ష్యాన్ని దాటాలి
- జనం పోటెత్తిన కుప్పం సభలో చంద్రబాబు

పసుపుజెండా ఎగరేస్తా...
## ఇచ్చిన ప్రతిహామీ నెరవేరుస్తా!



- దుగ్గిరాల, పేరకలపూడి రచ్చబండ సభల్లో నారా లోకేష్

6

దేశంలోనే అతిపెద్ద దొంగ, 420 జగన్: లోకేష్ 7

మహిళలకు మేలు చేసింది,
## చేసేది టీడీపీనే
కుప్పం మహిళలతో ముఖాముఖిలో చంద్రబాబు 4

## జగన్‌రెడ్డి బస్సు యాత్ర 'క్షమాపణ యాత్ర'

- ఐదేళ్లుగా ప్రజలను కలవని ముఖ్యమంత్రి
- ఎన్నికల ముందు బస్సెందుకు ఎక్కుతున్నారో చెప్పాలి
- ఓట్లడిగే ముందు మద్యాన్ని నిషేధిస్తామన్నారుగా.. చేశారా?
- 85శాతం గత హామీలను గాలికొదిలి ప్రజల్ని వంచించలేదా?
- బస్సు యాత్ర పేరును మార్చుకోవాలంటూ తెదేపా నేత వర్ల రామయ్య ధ్వజం

10

## నేటి నుంచి భువనమ్మ నిజం గెలవాలి

- 29 వరకు నాలుగు రోజులు పర్యటన
- మూడు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో పరామర్శలు

5

## సలహాదారు పదవి నుంచి సజ్జలను తొలగించాలి
సీఈఓకు అచ్చెన్నాయుడు లేఖ

- వివరాలు 3 పేజీలో..

పోలీసులకు ఆధారాలతో దొరికిన బస్సును
## సీబీఐకి ఎందుకు అప్పగించలేదు
డ్రగ్స్ కంటెయినర్‌కు బ్రెజిల్ మంత్రిత్వశాఖ ధ్రువీకరణ అవాస్తవం : పట్టాభి

- వివరాలు 11 పేజీలో..

జగన్‌రెడ్డి హామీలు -
ముఖ్యమంత్రి మోసాలు
## వంచనకు గురైన కడపజిల్లా
మరో మోసానికి
బస్సెక్కనున్న జగన్‌రెడ్డి

- వివరాలు 8 పేజీలో..

# ఇంటివద్దకే రూ.4 వేల పెన్షన్

- అధికారంలోకి రాగానే అమలు చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన
- ఆంక్షలు, బాదుడు లేని సంక్షేమం అందిస్తాం
- వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎవరి ఆస్తులకూ రక్షణ లేదు
- కుప్పంలో కుప్పి గంతులతో జగన్ అభాసుపాలు
- కుప్పంలో లక్ష మెజారిటీ లక్ష్యాన్ని దాటాలి
- జనం పోటెత్తిన కుప్పం సభలో చంద్రబాబు



కుప్పం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కుప్పం నియోజకవర్గం పార్టీకి కంచుకోటగా నిలిచిందని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పంలో శనివారం సాయంత్రం జరిగిన భారీ బహిరంగసభలో చంద్రబాబు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రూ.4,000 పెన్షన్ నెల నెలా ఇంటికే వచ్చేలా చేస్తామన్నారు. బయటకు వెళ్లిన వారు రెండు నెలలు ఊర్లో లేకపోయినా పెన్షన్ ఇస్తామన్నారు. ఇప్పుడున్న రూ.3వేల సామాజిక పెన్షన్‌ను రూ.4 వేలు చేసి ఇంటిదగ్గరకే తీసుకొచ్చి అందిస్తామన్నారు. సంపద సృష్టితో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తామన్నారు. ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలవాలి అన్నదే నా అజెండా. జగన్‌రెడ్డి అసమర్థ పాలనతో 30 ఏళ్ల వెనక్కు వెళ్లిన ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే కేంద్ర సహకారం అవసరం. రాబోయే రోజుల్లో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. కేంద్రంలో 400 పైగా ఎంపీలు, రాష్ట్రంలో 160 పైగా ఎమ్మెల్యేలు మనం గెలవాలి. 24ఎంపీలు గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు చెప్పారు.

### కుప్పం రుణం తీర్చుకోలేనిది

ఈసారి కుప్పంలో లక్ష ఓట్ల మెజారిటీ ఇవ్వాలని ఇక్కడి ప్రజలే లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో అతి పెద్ద మెజారిటీ వచ్చేది కుప్పంలోనే. సైకిల్‌కి తప్ప మరో పార్టీకి ఓటెయ్యడం తెలియని బంగారు కుప్పం మనది. నా కుప్పం నియోజకవర్గం గురించి కాలర్ ఎగరేసుకుని చెబుతున్నానంటే అది మీరు చూపించిన అభిమానం. కొంతమంది నేతలు కుల,మతాల వారీగా ఎక్కువ ఓట్లను చూసి నియోజకవర్గాన్ని ఎంచుకుంటారు. కానీ నేను పేదలు ఎక్కడున్నారా అని వెతుక్కుని కుప్పానికి వచ్చాను. పేదలు, బడుగు బలహీన వర్గాలే నాకు సర్వస్వం. నేను ఇప్పటివరకూ 7 ఎన్నికల్లో కుప్పంలో పోటీ చేశా. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి... ప్రజల్లోకి వెళ్లే ముందు మీ ఆశీస్సులు కోరేందుకే ఇక్కడికి వచ్చా. ఎన్ని జన్మలెత్తినా మీ రుణం తీర్చుకోలేనని చంద్రబాబు అన్నారు.

### కసిగా కుప్పం జనం

కుప్పం ప్రజలను చూస్తే... ఎన్నికల కళ కనిపిస్తోంది. కుప్పం అభివృద్ధికి అడ్డుపడిన వైసీపీకి డిపాజిట్లు కూడా ఇవ్వొద్దు అనే కసి కనిపిస్తోంది. పేదలకు అన్నం పెట్టేందుకు కుప్పంలో పెట్టిన అన్న క్యాంటీన్ రద్దు చేశారంటే వీళ్లు మనుషులా. కుప్పంలో చిల్లర రాజకీయాల చేసి కుప్పిగంతులు వేసే వాళ్లకు ఇదే నా హెచ్చరిక. పోలీసులను అడ్డుపెట్టుకుని ఇన్నాళ్లూ ఆటలు ఆడారు. ఇక కోడ్ వచ్చింది...మీకూ పోలీసులు లేరు...మాకూ పోలీసులు లేరు. ఈసీ ఆదేశాల మేరకు అందరూ పనిచేయాల్సిందే. పుంగనూరు నుంచి ఓ దోపిడీదారు వస్తాడు. కప్పం కట్టించుకోడానికి కుప్పం వస్తాడు. ఆ దోపిడీదారుడు దోచిందంతా కక్కిస్తా. మాజీ సీఎంగా, ప్రతిపక్షనేతగా నా నియోజకవర్గానికి రానివ్వకుండా అడ్డుకున్నారు. అక్రమ కేసులు బనాయించారు. నాపై రౌడీయిజం చేశారు. గౌనివారి శ్రీనివాసులు సహా అందర్నీ జైల్లో పెట్టారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇష్టానుసారం రాజకీయాలు చేస్తామంటే కుదరదు. కుప్పంలో చోటా మోటా రౌడీలకు ఇదే నా హెచ్చరిక. ఎన్నికలు సరిగా జరక్కుండా అడ్డుపడితే మీ సంగతి తేలుస్తా. ప్రజాస్వామ్యాన్ని కుప్పం ప్రజలు కాపాడాలని చంద్రబాబు కోరారు.

### నీళ్లపేరుతో డ్రామాలు

కుప్పానికి హంద్రీనీవా నీళ్లు అంటూ సైకో సీఎం హడావుడి చేశాడు. వచ్చాయా నీళ్లు? డ్రామాలాడి, సినిమా సెట్టింగులా గేట్లు పెట్టి స్విచ్ నొక్కాడు. సీఎం వెళ్లగానే గేట్ల సెట్టింగ్ ఎత్తేశారు. జలగా నీళ్లేవి అంటూ మన తమ్ముళ్లు నిరసన తెలిపారు. నేను సీఎంగా ఉన్నప్పుడు పులివెందులకు నీళ్లిచ్చా. 90 శాతం హంద్రీనీవా పూర్తిచేశా.. 5 ఏళ్ల అధికారంలో ఉండి 10 శాతం పనులు పూర్తి చేయలేకపోయిన దద్దమ్మ, చవటలు మీరు...నన్నా మీరు విమర్శించేది. అధికారంలోకి రాగానే హంద్రీనీవాతో కుప్పానికి నీరిస్తా..చెరువులన్నీ నింపుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### వడ్డీతో సహా చెల్లిస్తా

కుప్పం నియోజకవర్గానికి జగన్ తీరని అన్యాయం చేశారు. ఎప్పుడూ లేని విధంగా హింస, దాడులు, కబ్జాలు, గ్రానైట్ మాఫియా వచ్చింది. శాంతిపురంలో కేజీఎఫ్ మాదిరి మొత్తం తవ్వేశారు. నేను ఫిర్యాదు చేస్తే రెండు రోజులు మౌనంగా ఉండి మళ్లీ గ్రానైట్ దోపిడీ మొదలెట్టారు. చివరకు ఆడపిల్లలపైనా అక్రమ కేసులు బనాయించారు. మా కార్యకర్తలను జైలుకు పంపారు. ఏదీ మర్చిపోను. వడ్డీతో సహా చెల్లిస్తానని చంద్రబాబు హెచ్చరించారు.

### వారి తరం కాదు

మీతో నా ఈ బంధం ఈనాటి కాదు. 35 ఏళ్లుగా నన్ను ఆదరిస్తున్నారు. మీకుటుంబసభ్యుడిగా చూశారు. కుప్పంలో ప్రతి ఇల్లూ నా ఇల్లే... నియోజక వర్గంలో ప్రతి ఊరూ..నా ఊరే. నన్ను ఓడిస్తామని, వై నాట్ కుప్పం అని కొందరు సైకోలు కుప్పిగంతులు వేశారు. నన్ను ఓడించడం వారి వల్ల కాదు... నేను అంటున్నా వై నాట్ పులివెందుల? జగన్ నీకు ఓటెందుకు వేయాలి? బాబాయిని గొడ్డలికి బలిచేసి నందుకా... రాష్ట్రాన్ని రావణకాష్టం చేసినందుకా? కుప్పం నుంచే నేను ఎన్నికల శంఖారావంగా ప్రజాగళం మోగిస్తున్నా.. ఈ తుపాను తీవ్ర వాయు గుండంగా మారి వైసీపీ నేతలు బంగాళాఖాతంలో కలిసిపోతారు. మే 13న ఉధృతంగా గాలివీయాలి. చెట్టూ, పుట్టా, గట్టూ మొత్తం సైకిల్ అనే మోత మోగాలి. ఫ్యాన్ చిత్తుచిత్తుగా ఓడిపోవాలి. 175నియోజకవర్గాల్లో కూటమి గెలవాలని చంద్రబాబు అన్నారు.

### అందరూ బాధితులే

వైసీపీ అక్రమాలు, దౌర్జన్యాలు, బాదుడే బాదుడును ప్రజలు భరించారు. అందరూ నష్టపోయారు. నాతో సహా అందరూ బాధితులయ్యారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి. సీఎం సొంత కడప జిల్లా ఒంటిమిట్టలో చేనేతవర్గానికి చెందిన కుటుంబాన్ని వైసీపీ భూకబ్జాదారులు పొట్టన పెట్టుకున్నారు. నేను సీఎంగా ఉండగా ఒంటిమిట్ట రామాలయాన్ని అభివృద్ధి చేశాను. అక్కడ భూముల రేట్లు పెరిగాయి. దీంతో అక్కడి చేనేత కార్మికుడి భూములపై వైసీపీ నేతల కన్నుపడింది. రికార్డులు మార్చేసి ఆక్రమించారు. తట్టుకోలేని ఆకుటుంబం ప్రాణాలు తీసుకుంది. విశాఖలో గన్‌పెట్టి ఎన్ఆర్ఐ సొంత భూమి రాసివ్వమన్నారు. ఎందుకివ్వాలని ప్రశ్నించినందుకు వేధించారు. రికార్డులు మార్చారు. ఐదేళ్లుగా ఆయనపోరాడుతూనే ఉన్నాడు. సొంత భూమి కాపాడుకోడానికి కోట్లు ఖర్చు పెట్టాలా? తిరుపతిలోనూ ఎన్ఆర్ఐ డాక్టర్ సునీత భూమి కొంటే వైసీపీ నేతలు ఆ భూమి ఆక్రమించారు. ఇక్కడికి వచ్చి ప్రశ్నిస్తే ఈ భూమి నీదికాదన్నారు. విధిలేని పరిస్థితుల్లో అక్కడి నుంచి ఆవేదనతో వీడియో పెట్టింది. పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అక్రమాలకు అడ్డేలేదు. జనార్ధన్ నాయుడుకు చెందిన గ్రానైట్‌క్వారీని బలవంతంగా రాయించుకున్నాడు. రూ.35లక్షల కరెంట్ బిల్లువస్తే... అది కూడా జనార్ధన్‌నాయుడుని కట్టాలని బెదిరించాడు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేదు. విశాఖకు 25 వేల కిలోల డ్రగ్స్ తరలించారు. ఈ వ్యవహారంతో వైసీపీ నేతలకు లింకులు న్నాయి. డ్రగ్స్‌ను అరికట్టకపోతే యువత భవిష్యత్ నిర్వీర్యమైపోతుందని చంద్రబాబు ఆవేదనవ్యక్తం చేశారు.

### ముస్లింల రిజర్వేషన్లు కాపాడాం

ముస్లింలను కొందరు కావాలని రెచ్చగొడతారు... మీరు నమ్మొద్దు. ముస్లింల 4శాతం రిజర్వేషన్లు మేమే కాపాడాం. ఉర్దూను రెండో అధికార భాష చేయడంతో పాటు వక్ఫ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతంకాకుండా రక్షించాం. జగన్‌పాలనలో వేధింపులు భరించలేక నంద్యాలలో అబ్దుల్ సలామ్ కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలాంటిఘటనలు ఊరూరా జరుగుతున్నాయి. ఏపీపీఎస్సీని అవినీతిమయం చేశారు. చట్టాన్ని అతిక్రమించి అవినీతికి పట్టంకట్టారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని చంద్రబాబు అన్నారు.

### ప్రత్యేక మేనిఫెస్టో

కుప్పం నియోజకవర్గానికి ప్రత్యేక మేనిఫెస్టో రెడీ చేస్తున్నా. మన నియోజకవర్గంలో పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేస్తా...మహిళలకు ఉపాధి కల్పిస్తా. ప్రతి ఆడబిడ్డ గౌరవంగా బతికేలా చర్యలు తీసుకుంటాను. అర్హులందరికీ సొంతిళ్లు ఇస్తాం. జర్నలిస్టులు, లాయర్లు, మాజీ సైనికులు, చిరు వ్యాపారులు, టీచర్లు, పేద- మధ్య తరగతి వర్గాలకు సరసమైన ధరలకే భూములు ఇస్తాను. ప్రతి ఒక్కరినీ పారిశ్రామికవేత్తలను చేస్తా. కుప్పాన్ని అభివృద్ధి చేసింది నేనే....జగన్ రెడ్డి కేవలం గాడిదలకు పళ్లు మాత్రమే తోమాడు. కుప్పాన్ని ఎడ్యుకేషన్, నాలెడ్జ్ హబ్‌గా తయారుచేస్తా. కుప్పం పచ్చని సుందర ప్రాంతం. ప్రకృతినీ వైసీపీ కేటుగాళ్లు ధ్వంసం చేస్తున్నారు. కనీసం ఏనుగులను కట్టడి చేయలేని దద్దమ్మలు. కంచె వేయలేరా? ప్రజలను ఏనుగులకు అప్పగిస్తారా? గంగమ్మ గుడి గోపురం రాతితో కట్టేబాధ్యత నేను తీసుకుంటా. ఈ పవిత్రకార్యం నాతోనే ప్రారంభం అవుతుంది. ప్రతిఒక్కరూ టీడీపీ-బీజేపీ-జనసేన అభ్యర్థులకే ఓటేయండి. ఒక దుర్మార్గుడు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాడు. 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి దారుణాలు ఎప్పుడూ చూడలేదు. కలిసికట్టుగా పోరాడి సైకోను తరిమికొట్టాలనే పొత్తులు పెట్టుకున్నాం. మన పాలనలో వ్యవస్థలపై దాడులు ఉండవు...భరోసా, భద్రత ఎన్డీఏతోనే సాధ్యమని చంద్రబాబు ఉద్ఘాటించారు.







# ముస్లింల భద్రతకు నాదీ బాధ్యత

- నేనున్నంతకాలం ముస్లింలకు అన్యాయం జరగదు
- రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్ర సాయం అవసరం
- ఎన్నడూ లేని విధంగా జగన్ హయాంలో ముస్లింలపై దాడులు
- ముస్లింలకు పథకాలు రద్దు చేశాడు...ఆర్థిక సాయం నిలిపేశాడు
- ముస్లింల హక్కులకు భంగం కలిగే చర్యలు మేము ఏనాడూ తీసుకోలేదు
- చంద్రబాబు స్పష్టీకరణ
- ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు, ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీడీపీ అధినేత



కుప్పం (చైతన్యరథం): ముస్లింల భద్రతపై ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని, ఈ విషయంలో తనదే బాధ్యత అని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి విధ్వంస పాలనతో కోలుకోలేని విధంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి బాట పట్టించాలంటే కేంద్ర సాయం అవసరమనే ఉద్దేశంతోనే ఎన్డీఏలో చేరామని చెప్పారు. కుప్పంలోని కేవీఆర్ మండపంలో సోమవారం ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఇఫ్తార్ విందులో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం అంతా సూర్యాస్తమయం వరకూ నీళ్లు, ఆహారం తీసుకోకుండా కఠోరమైన దీక్షను ముస్లిం సోదరులు చేపడతారన్నారు. ముస్లింలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ టీడీపీ. 40 ఏళ్లుగా ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఉర్దూను రెండో అధికార భాషగా చేసింది టీడీపీనే. సమైక్యరాష్ట్రంలో 13 జిల్లాల్లో ఉర్దూను రెండో భాషగా చేశాను. ముస్లింలో చాలా మంది పేదలు ఉన్నారని గుర్తించిన ఎన్టీఆర్ 1985లో దేశంలోనే మొదటిసారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించారు. హజ్ యాత్రకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, హైదరాబాద్‌లో హజ్‌హౌస్ కట్టి విమాన సదుపాయాన్ని కల్పించాం.రాష్ట్రం విడిపోయాక కడప, విజయవాడలో హజ్ హౌస్‌ల నిర్మాణం చేపట్టి 90శాతం పూర్తి చేశాం. కానీ వాటిని ఈ ప్రభుత్వం పూర్తి చేయలేదు. సమైక్య రాష్ట్రంలో ఉర్దూ యూనివర్సిటీని హైదరాబాద్‌కు తెచ్చాం... విభజన తర్వాత కర్నూలుకూ తెచ్చామని చంద్రబాబు చెప్పారు.

## జగన్ పాలనలోనే ముస్లింలకు అన్యాయం

ఖురాన్ స్ఫూర్తితో పేద ముస్లింలైన 10లక్షల మందికి రంజాన్ తోఫా ఇచ్చాం. దుకాణ్ మకాన్, దుల్హన్ పథకాలను ప్రవేశపెట్టాం. 33వేల మందికి దుల్హన్ పథకం ద్వారా రూ.165 కోట్లు ఆర్థిక సాయం ఇచ్చిన ఏకైక పార్టీ టీడీపీ. విదేశీ విద్య కింద 527 మందిని విద్యార్థులను విదేశాలకు పంపించాం. కానీ ఈ ప్రభుత్వం ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. ఒక్క మైనారిటీ సోదరుడికైనా ఆర్థిక సాయం అందించిందా..? నాడు నేను రూ.3 లక్షల రుణం ఇచ్చి రూ.లక్ష సబ్సిడీ ఇచ్చా. ఒక్క మసీదైనా కట్టారా.? ఆఖరికి మరమ్మతులకు కూడా డబ్బులు ఇవ్వలేదు. ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనం ఇచ్చింది టీడీపీనే. కానీ 6 నెలలుగా ఈ ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వడంలేదు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించడంతో ఆత్మహత్య చేసుకుంది.ఎమ్మిగనూరులో హజీరాబీ అనే ముస్లిం యువతిని కొందరు వైసీపీ గూండాలు అత్యాచారం చేసి చంపేస్తే పట్టించుకోలేదు. వి.కోటలో చదువుల తల్లి మిస్బా బాగా చదువుతుండేది... కానీ వైసీపీ నేత కూతురు ఆమె కన్నా వెనకబడి, తరగతిలో సెకెండ్ వస్తోందని, పాఠశాల యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి మిస్బాకు టీసీ ఇప్పించడంతో ఆత్మహత్య చేసుకుంది. ముస్లిం ఆడబిడ్డ బాగా చదువుకుంటే మనసు ఒప్పలేని దుర్మార్గులు వీళ్లు. కళ్యాణదుర్గంలో చాపిరి గ్రామంలో ముస్లిం యువతిని మోసం చేసి చంపి నదిలో పడేశారు. దాచేపల్లిలో ముస్లిం యువకుడు అలీషా మద్యం అమ్ముతున్నాడని నింద వేసి కొట్టి చంపేశారు. కడపలో అక్బర్ బాషాకు చెందిన భూమిని కబ్జా చేయడంతో ఆత్మహత్యకు యత్నించాడు. ముస్లిం యువకులపై పుంగనూరులో కేసులు పెట్టి 12మందిని జైలుకు పంపారు. మసీదును కబ్జా చేస్తున్నారని పోరాడినందుకు నరసరావుపేటలో ఇబ్రహీంను నరికి చంపారని చంద్ర బాబు అన్నారు.

## రాష్ట్రం కోసమే పొత్తు

45 ఏళ్ల ట్రాక్ రికార్డు ఉన్న పార్టీ టీడీపీ. ఎన్డీఏలో ఉన్నప్పుడు కూడా గతంలో ముస్లింల హక్కులకు భంగం కలిగే చర్యలు ఏనాడూ చేయలేదు. మీ పిల్లల అభివృద్ధి కోసం కృషి చేశాం. పార్లమెంట్‌లో అన్ని చట్టాలకు వైసీపీ ముందుండి మద్దతు ఇచ్చింది. రాష్ట్రంలో రాక్షస ప్రభుత్వం ఉంది..అందరిపై దాడులు చేస్తున్నారు..అందుకే నేను, పవన్ ఆలోచించి బీజేపీ ముందుకు రావడంతో పొత్తు పెట్టుకున్నాం. ముస్లింలకూ పనులు కావాలన్నా..అభివృద్ధి చెందాలన్నా కేంద్ర ప్రభుత్వ సాయం కావాలి...అందుకే పొత్తు పెట్టుకున్నాం తప్ప మరో కారణం కాదు. 3 పార్టీలు రాష్ట్ర భవిష్యత్తు కోసమే పొత్తు పెట్టుకున్నాయి. నేను సీఎంగా ఉన్నంత కాలం మీకు అన్యాయం జరగదు. దుర్మార్గ ప్రభుత్వం వస్తే మీకూ భవిష్యత్తు ఉండదు. ముస్లింలు, క్రిస్టియన్లు కూడా ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుంది. అందరినీ సమానంగా చూసి, అందరికీ సంక్షేమాన్ని అందించే ఏకైక పార్టీ టీడీపీ. ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలన్నదే నా తపన. ముస్లింలకు ఏం కావాలన్నా నేను ముందుంటా. ముస్లిం సోదరులు ఏదీ మనసులో పెట్టుకోకుండా ముందుకు రావాలి. ముస్లింల భద్రతకు నాది బాధ్యత అని చంద్రబాబు హామీ ఇచ్చారు.





# సలహాదారు పదవినుంచి సజ్జలను తొలగించాలి

- ప్రభుత్వ పదవిలో ఉంటూ రాజకీయాలా?
- ఆయన ప్రవర్తన కోడ్ ఉల్లంఘనే
- వెంటనే చర్యలు తీసుకోవాలి
- సీఈఓకు అచ్చెన్నాయుడు లేఖ

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రభుత్వ పదవిలో ఉంటూ రాజకీయ కార్యకలాపాలు నిర్వహించటం ఎన్నికల నిబంధలనకు ఉల్లంఘించటమేనని, ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ)కి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం సీఈఓకు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. సజ్జల రామకృష్ణా రెడ్డి ప్రభుత్వ పదవిలో ఉంటూ రాజకీయ నాయకుడిలా మాట్లాడుతున్నారు. గత ఐదేళ్ళుగా ప్రభుత్వ సలహాదారుడిలా కాకుండా వైసీపీ కార్యకర్తలా ప్రతిపక్షాలపై విషం చిమ్ముతున్నారు. ప్రభుత్వ సంచిత నిధి నుంచి జీతం తీసుకుంటూ ప్రభుత్వ ఖజానా ఖర్చుతో అధికార పార్టీ పనులు చేస్తున్నారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ ఈ నెల 18, 22 తేదీల్లో ప్రెస్ మీట్‌లు పెట్టి ప్రతిపక్షాలపై బహిరంగ ఆరోపణలు చేశారు. ఎన్నికల నియమావళి ప్రకారం రాజకీయ నాయకులు, అధికారుల మధ్య వ్యక్తిగతంగా లేదా సమష్టిగా వీడియో కాన్ఫరెన్సులు నిషిద్ధం. అందుకు విరుద్ధంగా వైకాపా నాయకులు, అభ్యర్థులతో సజ్జల భేటీలు, వీడియో కాన్ఫరెన్సులు నిర్వహిస్తున్నారు. ఐపీసీ 171, 123, 129, 134, 134-ఏ సెక్షన్‌లను సజ్జల ఉల్లంఘించారు. అంతే కాకుండా సజ్జల ప్రవర్తన 1951, ప్రజాప్రాతినిధ్య చట్టానికి సైతం విరుద్ధం. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించనందుకు గాను సజ్జలపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించడం



కోసం సలహాదారు పదవి నుంచి సజ్జలను తొలగించాలని సీఈఓను అచ్చెన్నాయుడు కోరారు.

చైతన్యరథం

# మహిళలకు మేలు చేసింది, చేసేది టీడీపీనే

## కుప్పం మహిళలతో ముఖాముఖిలో చంద్రబాబు





- టీడీపీతోనే మహిళా సాధికారత
- మహిళల ఆదాయాన్ని రెట్టింపు చేస్తా
- మహిళల కోసం జగన్‌రెడ్డి చేసిందేమిటి?
- టీడీపీ తెచ్చిన ప్రత్యేక పథకాలను రద్దు చేశాడు
- నాసిరకం మద్యంతో మహిళల తాళిబొట్లు తెంచాడు
- జగన్ పాలనలో గంజాయి, డ్రగ్స్‌కు కేంద్రంగా రాష్ట్రం
- కుప్పం వస్తే కొత్త శక్తి వస్తుంది
- కుప్పంలో నాడు ఇంటికి రెండు ఆవులు అంటే ఎగతాళి చేశారు
- నేడు అదే కుప్పం పాల ఉత్పత్తిలో రికార్డులు సృష్టించింది
- వైసీపీకి ఓటేస్తే సమాజానికి ద్రోహం చేసినట్లే

కుప్పం (చైతన్యరథం): అభివృద్ధిలో అగ్రగామిగా, దేశానికే ఆదర్శంగా కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వచ్చాక మహిళల ఆదాయాన్ని రెట్టింపు చేసేలా కార్యాచరణ చేపడతానన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా సోమవారం మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా రాని ఆనందం కుప్పం వస్తే ఉంటుందన్నారు. నాకు స్ఫూర్తి కుప్పం. మీ నిండు మనసుతో నన్ను 7 సార్లు ఆదరించి గెలిపించారు. మళ్లీ గెలిచే ముందు మీ ఆశీర్వాదం కోసం వచ్చాను.

నిజమైన దేవతలు ఆడబిడ్డలే. 45 ఏళ్లుగా ఆదరిస్తున్న ప్రజలకు రుణపడి ఉన్నా. అన్నగా.. తమ్ముడిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నా...వచ్చే ఎన్నికల్లో మనందరి లక్ష్యం లక్ష మెజారిటీ అనే పెట్టుకోవాలి. నియోజకవర్గంలో 75శాతం ఓట్లు టీడీపీకే రావాలి. రాష్ట్రం, పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించేవారెవరూ వైసీపీకి ఓటు వేయరని చంద్రబాబు అన్నారు.

### మహిళల గురించి తొలుత ఆలోచించింది టీడీపీనే

రాష్ట్రం, దేశంలో మొట్టమొదటిసారిగా మహిళల అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడిన ఏకైక పార్టీ టీడీపీ. మొదటి సారిగా ఎన్టీఆర్ మహిళల గురించి ఆలోచించి ఆస్తిలో సమానహక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లుతీసుకొచ్చాం. మహిళలు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా ఎన్నికై తరువాత ఎమ్మెల్యేలు అయ్యారంటేదానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్టీఆర్ ఇచ్చిన 8శాతం రిజర్వేషన్లే కారణం. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం తీసుకొచ్చాం. చదువుకోని మహిళలతో ఇంటికొకరి చొప్పున డ్వాక్రా సంఘాలు ఏర్పాటుచేశాం. మహిళలను చిన్నచూపు చూసే స్థితి నుండి ఇంటిని నడిపే పరిస్థితికి తీసుకువచ్చింది టీడీపీనే. మహిళల కోసం వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టాం. లక్షల మంది మహిళల జీవితాలు బాగున్నాయంటే అది టీడీపీ చొరవ అని చంద్రబాబు చెప్పారు.

### పాడి పరిశ్రమకు ప్రోత్సాహం

నేను మొదటి సారి కుప్పం వచ్చినప్పుడు డ్వాక్రా సంఘాలు లేవు.. కానీ ఇప్పుడు 60వేల మంది ఉన్నారు. డ్వాక్రా సంఘాలతో పాటు పాడిపరిశ్రమను ప్రోత్సహించాం. అప్పట్లో ఇంటికి రెండు ఆవులు ఇస్తా అంటే నవ్వారు...ఇప్పుడు కుప్పంలో 4 నాలుగు లక్షల లీటర్ల పాల సేకరణ జరుగుతోంది. మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి వేసిన మొదటి అడుగు పాడి పరిశ్రమ.

నా తల్లిని చిన్నతనంలో చూశాను... కట్టెల పొయ్యితో ఇబ్బంది పడేది. కట్టెల పొయ్యిలు పోయి మహిళలు ఇబ్బంది లేకుండా ఉండాలని దీపం పథకం ద్వారా వంటగ్యాస్ అందించాను. మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతుంటే ఆత్మగౌరవం పేరిట మరుగుదొడ్లు కట్టించాం. మధ్యాహ్న భోజన పథకం పెట్టి అందులోనూ మహిళలకు అవకాశం కల్పించాం. అంగన్వాడీ, రేషన్ షాపులు, సుజల స్రవంతి వాటర్ ప్లాంట్లు కూడా ఏర్పాటుచేసి మహిళలకు అవకాశం కల్పించామని చంద్రబాబు అన్నారు.

### ఆడబిడ్డలకు జగన్ చేసిందేమిటి?

ఒంటరి మహిళలకు పెన్షన్ విధానానికి శ్రీకారం చుట్టింది టీడీపీనే. స్కూలుకు వెళ్లడానికి ఆడపిల్లలు ఇబ్బందులు పడుతుంటే ఆడపిల్లలందరికీ సైకిళ్లు అందించాం. ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు పెట్టాం. ఆర్టీసీ కండక్టర్లుగా కూడా మహిళలను నియమించాం. ప్రతి కిలోమీటరుకు ఒక ఎలిమెంటరీ స్కూలు, ప్రతి 3కి.మీకి అప్పర్ ప్రైమరీ, మండలానికి ఒక జూనియర్ కాలేజీ, రెవెన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగ్ కాలేజీ తీసుకొచ్చాం. పసుపుకుంకుమ ద్వారా రూ.8,800 కోట్లు అందించి... రూ.10 వేల కోట్లు డ్వాక్రా రుణాలు మాఫీ చేశాం. ఉచితంగా 11 రకాల వైద్య సదుపాయాలు అందించాం. అన్న అమృతహస్తం కింద గర్భిణులకు ఉచితంగా అవసరమైన పరీక్షలు చేశాం. బేబీ కిట్లు కూడా అందించాం. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, బాలామృతంతో పాటు ప్రసవం సమయంలో రూ.5,500 ఆర్థికసాయం అందించాం. పెళ్లికానుకలతో పాటు ఒక అన్నగా సామూహిక సీమంతాలు కూడా నిర్వహించాం. కానీ ఇవన్నీ ఇప్పుడు ఉన్నాయా.? ఆడపిల్లలకు జగన్ ప్రభుత్వం ఏం చేసిందని చంద్రబాబు ప్రశ్నించారు.

### మహిళల కోసం కొత్తపథకాలు

కొత్త పథకాలకు శ్రీకారం చుట్టాం... ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమంది ఆడబిడ్డలకు నెలకు రూ.15 వందలు ఆడబిడ్డ నిధి కింద అందిస్తాం. నేరుగా మీ అకౌంట్లోకే డబ్బులు వస్తాయి. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ద్వారా ఒక్కొక్కరికి రూ.15 వేలు అందిస్తాం.గ్యాస్ ధరలు పెరిగాయి... పెట్రోల్, డీజల్, కందిపప్పు, చింతపండు, పంచదార అన్ని ధరలు పెరిగాయి. మద్యం ధరకు రెక్కలు వచ్చాయి. క్వార్టర్ మద్యం రూ.60 నుండి 200లకు పెంచి వందరూపాయలకు పైగా దోచేసిన జలగజగన్.నాసిరకం మద్యంతో ఆడబిడ్డల తాళిబొట్లు తెంచాడు. జలగ మాదిరిగా జగన్ జనం రక్తం తాగుతున్నారు. కుప్పంలో రాళ్లు, ఇసుకను కూడా దోచుకున్నారు. రౌడీలు జాగ్రత్తగా ఉండాలి... బజారులో నిలబెడతానని చంద్రబాబు హెచ్చరించారు.

### ఆడబిడ్డలకు అండగా ఉంటా

రాష్ట్రంలో మహిళలంతా టీడీపీ పక్షమే. జగన్‌ను ఇంటికి పంపడానికి మహిళలంతా సిద్ధంగా ఉన్నారు. టీడీపీకి ఓటేస్తే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని భర్తలకు మహిళలు చెప్పాలి. నన్నే ఎన్నో సార్లు వేధించారు. అసెంబ్లీలో నన్ను తిట్టారు. రాజకీయాల్లో లేని నా సతీమణి భువనేశ్వరిని అవమానించారు. నాడే చెప్పా... కౌరవసభను గౌరవసభగా చేసిన తరువాత సీఎంగానే అడుగుపెడతానని.

మీ భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే ఈ 40రోజులు మీరు కష్టపడి టీడీపీని గెలిపించాలి. ఆడబిడ్డలను కోరుతు న్నా... మీకు అండగా ఉంటా. మీ ద్వారా మీ కుటుం బాన్ని బాగు చేసే పరిస్థితి రావాలి... మీ ఆదాయాన్ని పెంచి చూపిస్తాం.జగన్ లా రూ.10ఇచ్చి వంద కొట్టేసే ఆలోచన నాది కాదు. సంపద సృష్టించి మీ ఆదాయాన్ని పెంచుతా. రూ.10 ఇచ్చి రూ.100 సంపాదించే మార్గాన్ని చూపిస్తా. సంపద సృష్టిస్తూ పేదరికం లేని సమాజం తీసుకొస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

### రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన జగన్

నేను సీఎంగా ఉన్నప్పుడు గురజాలలో ముస్లిం బాలికపై అత్యాచారం జరిగింది... 24 గంటల్లో పట్టుకోవాలని ఆదేశించడంతో నిందితుడు భయపడి, చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు.

నేడు రాష్ట్రంలో గంజాయిని వాణిజ్య పంట చేశారు. డబ్బులకు కక్కుర్తి పడి విదేశాల నుండి డ్రగ్స్ తెస్తున్నారు. జగన్ తన చీకటి వ్యాపారాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. అవసరం అయితే మహిళలకు ప్రత్యేక చట్టం తెచ్చి రక్షణ కల్పిస్తాం. మహిళలు పూర్తిగా రాజకీయాల్లోకి వస్తే కుర్చీ కోసం మగవారు వెతుక్కునే పరిస్థితి వస్తుం దిదని చంద్రబాబు చమత్కరించారు.

## వైసీపీని గద్దె దించేందుకు జనం సిద్ధం

కుప్పంలో టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారు. గౌనివారి శ్రీనివాసులను 30 రోజులు జైల్లో పెట్టారు. నేను బతికేది రాష్ట్రం, ప్రజల కోసం. గాడి తప్పిన పాలనను మళ్లీ గాడిలో పెడతా. ఈ ఎన్నికలు ఏకపక్షంగా జరగాలి. ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలవాలి. నాకు ముఖ్యమంత్రి పదవి కొత్తకాదు. నాకు రాష్ట్రం, ప్రజలు ముఖ్యం. ప్రపంచం అభివృద్ధిలో ముం దుకు వెళ్తుంటే ఏపీ తిరోగమనంలో వెళ్తోంది. నేను ఎన్నికల కోసం ఇక్కడికి రాలేదు. కల్లబొల్లి మాటలు చెప్పేందుకు వైసీపీ నేతలు సిద్ధంగా ఉన్నారు. సిద్ధం అంటున్న వైసీపీని ఓడించడానికి జనమంతా సిద్ధంగా ఉన్నారు. వైసీపీ నేతలు క్వార్టర్ బాటిల్, గంజాయి ఇవ్వ డానికి సిద్ధంగా ఉన్నారు. వీళ్లు చెప్పి చేయించే నేరాలు... ఘోరాలు చేస్తే జీవితాలు నష్టపోతాయి.

వైసీపీకి పని చేస్తే కుటుంబాలకు, సమాజానికి ద్రోహం చేసిన ట్లే. పథకాలుతీసేస్తామని వాలంటీర్లు బెదిరిస్తున్నారు... అవి మీ డబ్బులే వారి డబ్బులు కాదు. రాష్ట్రంలోనే ఎక్కువ మెజారిటీ వచ్చే నియోజకవర్గం కుప్పమే అవ్వాలి. కుప్పం ప్రజలకు ఏం చేయాలో నేను చూసుకుంటా. కుప్పం ప్రజలు నన్ను మనసులో పెట్టుకుని చూసుకున్నారు. నన్ను గెలిపించిన కుప్పం ప్రజలను ఎప్పుడూ మర్చిపోను. మనం ఒకరి జోలికివెళ్లం.. మన జోలికి వస్తే వదిలిపెట్టబోమని చంద్రబాబు స్పష్టం చేశారు. చిత్తూరు ఎంపీగా పోటీ చేస్తున్న దగ్గుమళ్ల ప్రసాదరావును ఆశీర్వదించాలని చంద్రబాబు కోరారు.





కుప్పంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన శతరత్న జీర్ణోద్ధరణ ప్రతిష్ఠ మహా కుంభాభిషేకంలో పాల్గొన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు.

## నేటి నుంచి భువనమ్మ నిజం గెలవాలి

**- 29 వరకు నాలుగు రోజులు పర్యటన**

**- మూడు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో పరామర్శలు**

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటన తిరిగి మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ నెల 26 నుంచి 29 వరకు నాలుగు రోజులపాటు ఏలూరు, నరసాపురం, మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటిస్తారు. 26న రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకుని, ఆ రోజు పోలవరం, చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటిస్తారు. 27న పోలవరం, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, గన్నవరం నియోజకవర్గాల్లో, 28న నూజివీడు, గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాల్లో, 29న మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల్లో పర్యటిస్తారు.

## తెలుగువారి ఐక్యతకు ప్రతిరూపం 'ఎల్లో కార్ట్'



అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీని అన్నివర్గాలకు చేరవేసేందుకు పార్టీ అనుబంధంగా పనిచేస్తున్న తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఒక వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చింది. తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక అయిన తెలుగుదేశం ఇప్పుడు మన లైఫ్ స్టైల్ లోనూ భాగం అవబోతోంది. ఇందులో భాగంగా 'ఎల్లో కార్ట్' Yellowkart.in వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ వెబ్‌సైట్‌ను సినీ హీరో నారా రోహిత్ ఆవిష్కరించారు. ఎల్లో కార్ట్ వెబ్‌సైట్‌లో టీడీపీ థీమ్‌తో రూపొందించిన టీ-షర్టులు, క్యాప్‌లు, బ్యాడ్జీలు, కాఫీ మగ్‌లు అందుబాటులో ఉంటాయి. పార్టీలో, ప్రజల్లో ఐక్యతను చాటిచెప్పేందుకు ఈ ఎల్లో కార్ట్ తోడ్పడుతుందని తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ అధ్యక్షురాలు తేజస్వి పొడపాటి, ప్రతినిధులు తెలిపారు.

## ఆఖరి రోజుల్లోనూ వైసీపీలో తగ్గని అధికార మదం

- **టీడీపీ కార్యకర్త అమర్నాథ్‌రెడ్డి హత్య దుర్మార్గం**
- **పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారనే అక్కసుతో దారుణం**
- **ఓటమి భయంతో వరుస దాడులు**
- **మండిపడ్డ అచ్చెన్నాయుడు**

అమరావతి (చైతన్యరథం): ఓటమి భయం పట్టుకున్న జగన్‌రెడ్డి ప్రతిపక్షాలపై వరుస దాడులు చేయిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. నిజాయితీగా గెలవడం చేతకాక రౌడీయిజం చేయిస్తున్నారరని మండిపడ్డారు. ఆఖరి రోజుల్లోనూ వైసీపీ కార్యకర్తలకు అధికార మదం తగ్గడం లేదు. పుట్టపర్తి నియోజకవర్గం, కూటాలపల్లి గ్రామంలో టీడీపీ కార్యకర్త అమర్నాథ్‌రెడ్డిని వేట కొడవళ్లతో నరికి చంపటం దుర్మార్గం. టీడీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందుకు ప్రాణాలు తీశారంటే జగన్ పాలన రాతియుగం కాక మరేంటి? అమర్నాథ్‌రెడ్డి ఆదివారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు హతమార్చారు. సొంత బాబాయినే గొడ్డలితో నరికి చంపించిన జగన్‌రెడ్డికి సామాన్య ప్రజలు ఒక లెక్కా? జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి. ప్రతిపక్ష నాయకులపై అరాచకాలు పెరిగిపోయాయి. అమర్నాథ్‌రెడ్డిని చంపినవారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

### జగన్‌రెడ్డిని మించిపోయిన వైసీపీ మూకలు

ఓటమి భయంతో వైసీపీ మూకలు హింసా రాజకీయాలు చేస్తూ పేట్రేగిపోతున్నారు. అధికారమదంతో టీడీపీ కార్యకర్తపై దాడులు తెగబడుతున్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు వైసీపీ కార్యాలయం తగలబడిన ఘటనలో టీడీపీ కార్యకర్తలు కంచేటి సాయి, దండా నాగేంద్ర, జానీలపై అక్రమ కేసులు బనాయించారు. కంచేటి సాయిని అన్యాయంగా అరెస్ట్ చేశారు. వైసీపీ నేతలే కార్యాలయాన్ని తగలబెట్టి ఆ నెపాన్ని తెలుగుదేశంపై మోపడం దుర్మార్గం. రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా దిగజారడంలో వైసీపీ నేతలు... జగన్‌రెడ్డిని మించి పోయారన దానికి ఈ ఘటనే నిదర్శనం. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్‌రావు నుంచి కంచేటి సాయికి ప్రాణహాని ఉంది. గతంలో ఎమ్మెల్యే అనుచరుడిగా పనిచేసిన సాయి.. వైసీపీ ఆగడాలు, వేధింపులు తట్టుకోలేక టీడీపీ కండువా కప్పుకున్నాడు. అప్పటినుంచి ఎమ్మెల్యే నంబూరు శంకర్‌రావు సాయిపై కక్ష కట్టారు. సాయి ఇంటిపైన ఎమ్మెల్యే కుమారుడు కల్యాణ్ దాడి కూడా చేశాడు. అయినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతం? జగన్‌రెడ్డిని ఓటమి భయం వెంటాడుతోంది. ప్రజాగళం సభకు వచ్చాదన్న కారణంగా గిద్దలూరుకు చెందిన మునయ్యను వైసీపీ రౌడీలు నరికి చంపారు. ఆళ్లగడ్డలో ఇమాన్ అనే యువకుడిని బలితీసుకున్నారు. మాచర్లలో టీడీపీ కార్యకర్త సురేష్ కారు తగలబెట్టారు. ప్రజాస్వామ్యాన్ని పాతరేసి హింసా రాజకీయాలు చేస్తున్న జగన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదు. పోలీసులు ఇప్పటికైనా బాధితులకు అండగా నిలబడాలి. అకారణంగా టీడీపీ క్యాడర్ పై దాడులు చేస్తున్న వైసీపీ రౌడీలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.



## వైకాపా కాలకేయులకు రోజులు దగ్గర పడ్డాయ్

**- అమర్నాథరెడ్డి హత్య వైకాపా సైకోల పనే**

**- టీడీపీ యువనేత లోకేష్ ఆగ్రహం**

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్లుగా జగన్ సాగించిన ఆటవిక పాలన, ఎన్నికల కోడ్ వచ్చాక కూడా కొనసాగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. వైకాపా అధినేత జగన్ గొడ్డలితో తెగబడితే, వైకాపా కార్యకర్తలు వేటకొడవళ్లతో జనాల్ని వేటాడుతున్నారని మండిపడ్డారు. శ్రీసత్యసాయి జిల్లా నల్లమాడ మండలం కుటాలపల్లిలో టీడీపీ కార్యకర్త అమర్నాథరెడ్డి హత్యని లోకేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు ఏం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ వైకాపా సైకోల పనే. ఓటమి భయంతో టీడీపీలో క్రియాశీలక కార్యకర్తల్ని అంతమొందిస్తున్నారు. అధికారం అండతో చెలరేగుతున్న వైకాపా కాలకేయులకు ఇదే నా హెచ్చరిక. మీకు రోజులు దగ్గర పడ్డాయి. జగన్‌రెడ్డి మూకని నమ్ముకుని హత్యలకు పాల్పడితే.. మిమ్మల్ని ఎవ్వడూ కాపాడలేడని లోకేష్ హెచ్చరించారు.





## అన్నయ్యలా అండగా ఉంటా..

### ఎంత వరకైనా చదివిస్తా

**- వైసీపీ ల్యాండ్ మాఫియాకి బలైన సుబ్బారావు కుమార్తె నిత్యకి లోకేష్ హామీ**

అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేతల భూకబ్జాలకు బలైపోయిన చేనేత వర్గానికి చెందిన పాల సుబ్బారావు కుటుంబంలో అనాథగా మిగిలిన పెద్ద కుమార్తె నిత్యకు అండగా ఉంటానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. వైసీపీ ల్యాండ్ మాఫియా అకృత్యాలకు ఉమ్మడి కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో చేనేతవర్గానికి చెందిన సుబ్బారావు కుటుంబం బలైపోయింది. ఆ కుటుంబంలో పెద్దమ్మాయి నిత్య మాత్రమే మిగిలింది. ఆ అమ్మాయికి అండగా నిలుస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు ఇదివరకే ప్రకటించారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం సోమవారం రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చేరుకుని నిత్యని పరామర్శించారు. ఈ సందర్భంగా నిత్యని ఫోన్‌లో యువనేత నారా లోకేష్ పరామర్శించారు. వైసీపీ నేతల భూదాహానికి బలైన మీ కుటుంబాన్ని తిరిగి తీసుకురాలేకపోయినా, నీకు అండగా నిలిచి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. సొంత అన్నయ్యలా ఎంత వరకైనా తానే చదివిస్తానని హామీ ఇచ్చారు. అరాచక ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, తెలుగుదేశం పార్టీలో కుటుంబసభ్యురాలిగా మీ బాగోగులన్నీ చూసుకుంటామని నిత్యకు ధైర్యం చెప్పారు.

# పసుపుజెండా ఎగరేస్తా...

# ఇచ్చిన ప్రతిహామీ నెరవేరుస్తా!

- ప్రతిపక్షంలో ఉన్నా అహర్నిశలు సేవలందించా
- నేను చేసిన పనుల్లో 10శాతం కూడా ఆర్కే చేయలేదు
- పెన్షన్లలోనూ రాజకీయం చేస్తున్న దుర్మార్గుడు జగన్
- దుగ్గిరాల, పేరకలపూడి రచ్చబండ సభల్లో నారా లోకేష్



దుగ్గిరాల(చైతన్యరథం): గత ఎన్నికల్లో నేను ఓడిపోయినా మంగళగిరి నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని అహర్నిశలు సేవలు చేస్తున్నా. రెండుసార్లు గెలిచిన ఆర్కే నేను చేసిన సంక్షేమంలో పదో వంతు కూడా చేయలేదని టీడీపీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దుగ్గిరాల, పేరకలపూడి రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీస్సులతో ఈసారి మంగళగిరిలో పసుపుజెండా ఎగురవేస్తా, ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా. నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే పోరాడి అత్యధిక నిధులు తెస్తా. ఎన్నికల సమయంలో కరకట్ట కమలహాసన్ అద్భుతంగా నటిస్తారు, ఆ తర్వాత కన్పించకుండా పోతారు. ముఖ్యమంత్రి మంగళగిరికి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని రెండునెలల క్రితం పార్టీకి రాజీనామా చేశారు, మళ్లీ ఇప్పుడు జగన్ పంచన చేరారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి కనీసం నియోజకవర్గ ప్రజలకు తాగునీరు కూడా అందించలేకపోయారు. 2019లో ఒక్క ఛాన్స్ పేరుతో మోసపోయారు మరోసారి మాయమాటల నమ్మి మోసపోవద్దని లోకేష్ హితవు పలికారు.

## సంక్షేమ పథకాలపై దుష్ప్రచారం

టీడీపీ వస్తే సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేస్తామని దుష్ప్రచారం చేస్తున్నారు. సంక్షేమాన్ని దేశానికి పరిచయం చేసిందే తెలుగుదేశం పార్టీ. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి - సంక్షేమాలను జోడెద్దుల బండిలా ముందుకు తీసుకెళ్తాం. ప్రజల తరపున పోరాడినందుకే నాపై 22 కేసులు పెట్టారు, చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు పెట్టి 53రోజులు జైలులో ఉంచారు. కుంటిసాకులతో సంక్షేమ పథకాలకు కోత పెడుతున్నారు. పెన్షన్లలో కూడా రాజకీయం చేస్తున్న దుర్మార్గుడు జగన్ ను రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా చైతన్యవంతులై తరిమికొట్టాలి. 3132 కి.మీ.ల సుదీర్ఘ పాదయాత్రలో నా దృష్టికి ఎన్నో సమస్యలు వచ్చాయి. ప్రజలకు అండగా నిలచేందుకు చంద్రబాబు, పవన్ సూపర్ - 6 కార్యక్రమాలను ప్రకటించారు. ప్రజాప్రభుత్వం వచ్చాక గతంలో బీసీ, ఎస్సీ మైనారిటీలకు అమలుచేసిన సంక్షేమపథకాలను పునరుద్ధరిస్తాం. హజ్ యాత్రకు వెళ్లేవారికి సాయం పెంచుతాం. ఏటా జాబ్ కేలండర్ తో పాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం. పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని పునరుద్ధరించి, వన్ టైం సెటిల్‌మెంట్ ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## ఇంకా ఎంతమందిని పొట్టనబెట్టుకుంటారు?

జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై దాడులు బాగా పెరిగాయి. అమర్నాథ్ గౌడ్ అనే బీసీ బాలుడు తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు పెట్రోల్ పోసి తగులబెట్టారు. నిందితుడికి బెయిల్ వస్తే ఊరేగింపుతో తీసుకెళ్లారు. సీఎం సొంత జిల్లాలో చేనేత సోదరుడు సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు వైసీపీ ఎమ్మెల్యేనే కారణం. సుబ్బారావు భూమిని బినామీల పేరుతో కబ్జా చేయడంతో వారి కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. దళితులను కూడా వదిలిపెట్టలేదు. వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేశారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం, పలమనేరులో మిస్బా ఆత్మహత్యకు వైసీపీనే కారణం. నర్సరావుపేటలో వక్ఫ్ భూముల కోసం పోరాడిన ఇబ్రహీంను నడివీధిలో నరికి చంపారు. ఇంకా ఎంతమందిని పొట్టబెట్టుకుంటారు? ముస్లిం సోదరుల విషయంలో వైసీపీ పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు. మైనార్టీలను కంటికిరెప్పలా కాపాడుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు.

## యువనేత దృష్టికి సమస్యల వెల్లువ

దుగ్గిరాల వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇంటి స్థలాలు ఇవ్వాలి. ఎస్సీలకు ఫంక్షన్ హాల్, కమ్యూనిటీ భవనం నిర్మించాలి. నిరుద్యోగ యువతకు లోన్లు ఇవ్వాలి. శ్మశాన వాటిక, ఆరోగ్యకేంద్రం అభివృద్ధి చేయాలి. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల వల్ల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు, తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. పేరకలపూడి వాసులు తమ సమస్యలను చెబుతూ... ప్రభుత్వాసుపత్రి లేకపోవడంతో అత్యవసర సమయాల్లో ఇబ్బంది పడుతున్నాం, తెనాలి వెళ్లాల్సి వస్తోంది. గ్రామానికి రవాణా సౌకర్యం లేదు, ప్రస్తుతం ఒకే ఒక బస్సు నడుస్తోంది. పంచాయితీ పరిధిలో వీధిదీపాలు ఏర్పాటుచేయాలి. స్కూలు పిల్లలకు ప్లే గ్రౌండ్ అభివృద్ధి చేయాలి. గ్రామంలో క్రైస్తవ శ్మశానవాటిక ఏర్పాటుచేయాలి. మోరంపూడి రోడ్డు వేయాలి, వంతెన నిర్మించాలి. గ్రామంలో 7వతరగతి వరకు స్కూలు ఉంది, 10వతరగతి వరకు అప్ గ్రేడ్ చేయాలి. పంటలు నిల్వ చేసుకోవడానికి గోడౌన్ నిర్మించాలని కోరారు. దీనిపై యువనేత లోకేష్ స్పందిస్తూ... దుగ్గిరాల గ్రామంలో భూగర్భ డ్రైనేజీ నిర్మిస్తాం. కుళాయి ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందిస్తాం. మంగళగిరి-తెనాలి రోడ్డు నిర్మించడంతో పాటు అంతర్గత రహదారులు కూడా అభివృద్ధి చేస్తాం. దామాషా ప్రకారం కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తాం. ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.













# దేశంలోనే అతిపెద్ద దొంగ, 420 జగన్



- రాజకీయ లబ్ధి కోసం సమాజాన్ని చీల్చే కుట్ర
- అధికారంలోకి రాగానే పోలీసు ఉద్యోగాల భర్తీ
- పెట్టుబడిదారుల్లో నమ్మకం కుదరాలంటే ప్రజాప్రభుత్వం 10 ఏళ్లు ఉండాలి
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజకీయ ప్రయోజనాల కోసం గత ఎన్నికల్లో కులాలను రెచ్చగొట్టారు, ఈసారి కులం, మతం, ప్రాంతం పేరుతో సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ యువనేత నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి ప్రైమ్ అపార్ట్‌మెంట్ నివాసితులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... [illegible] భారతదేశ చరిత్రలో జగన్ లాంటి దొంగ, 420 మరొకరు లేరు. [illegible]

గత ప్రభుత్వ హయాంలో మంగళగిరి ప్రాంతంలో రూ.1800 కోట్లతో [illegible]

[illegible]

## 20 ఏళ్లకు సరిపడా మౌలిక సదుపాయాలు

నేను, గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ కలసి [illegible] మంగళగిరి నియోజకవర్గాన్ని వేగవంతంగా అభివృద్ధి చేస్తామని లోకేష్ చెప్పారు. [illegible]



### జగన్ ముందు సద్దాం హుస్సేన్ దిగదుడుపే

టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జగన్ పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాలేదు. అమరావతి అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. విట్, ఎస్ఆర్ఎం, అమృత వంటి యూనివర్సిటీలను చంద్రబాబు తీసుకువస్తే జగన్‌రెడ్డి కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేదు. అమరావతి కన్వెన్షన్, [illegible] వంటి సంస్థలు అమరావతి రాకుండా రద్దు చేశారు. [illegible]

## ప్రభుత్వానికి సమాంతరంగా సంక్షేమ పథకాలు

2019 ఎన్నికల్లో 5,350 ఓట్ల తేడాతో నేను ఓడిపోయాను. [illegible]

### యువనేత ఎదుట తాడేపల్లి వాసుల విన్నపాలు

తాడేపల్లి ప్రైమ్ అపార్ట్ మెంట్ వాసులు తమ సమస్యలను లోకేష్‌కు తెలియజేస్తూ... [illegible]





నిర్మాణరంగ యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. చేనేతలకు అధునాతన మగ్గాలు ఏర్పాటుచేసి,మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం.





చంద్రబాబుతో చెప్పుకుని మంగళగిరి అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని యువనేత లోకేష్ పేర్కొన్నారు.

చైతన్యరథం



# శ్రీలక్ష్మీనరసింహస్వామి
# రథోత్సవంలో యువనేత లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దివ్య రథోత్సవం వైభవంగా సాగింది. యువనేత నారా లోకేష్ సోమ వారం మధ్యాహ్నం శ్రీవారి రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొని రథాన్ని లాగారు. శ్రీమాన్ మాడభూషి వేదాంతాచార్యుల నేతృత్వాన సాగిన ఈ ఉత్సవంలో నమో నృసింహా నామస్మరణతో మంగళగిరి వీధులు హోరెత్తాయి. భక్తుల జయ జయ ధ్వానాలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా సాగిన స్వామివారి రథోత్సవంలో భక్తి పారవశ్యం పొంగిపొర్లింది. వివిధ రకాల పుష్పాలు, మామిడి, అరటి తోరణాలతో దివ్యరథాన్ని శోభాయమానంగా అలంకరించారు. ఫాల్గుణ శుద్ధపౌర్ణమి సందర్భంగా కన్నుల పండుగగా సాగిన ఈ రథోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేసిన మంగళగిరి పద్మశాలీయ శ్రీలక్ష్మీనరసింహస్వామి రథపరిరక్షణ బృందం కమిటీ సభ్యులను యువనేత లోకేష్ అభినందించారు.















# జగన్‌రెడ్డి బస్సు యాత్ర 'క్షమాపణ యాత్ర'

- ఐదేళ్లుగా ప్రజలను కలవని ముఖ్యమంత్రి
- ఎన్నికల ముందు బస్సెందుకు ఎక్కుతున్నారో చెప్పాలి
- ఓట్లడిగే ముందు మద్యాన్ని నిషేధిస్తామన్నారుగా.. చేశారా?
- 85శాతం గత హామీలను గాలికొదిలి ప్రజల్ని వంచించలేదా?
- బస్సు యాత్ర పేరును మార్చుకోవాలంటూ తెదేపా నేత వర్ల రామయ్య ధ్వజం

అమరావతి (చైతన్యరథం): [illegible]

### జగన్ హామీల్లో 85 శాతం విస్మరించారు

[illegible]

### ప్రతి మహిళకూ క్షమాపణ చెప్పాలి

[illegible]

### యువతను మోసగించారు

[illegible]



[illegible]

### రైతులకు ద్రోహం, ఆరోగ్యశ్రీ నిర్వీర్యం

[illegible]

### మరోసారి ఓటడిగే హక్కుందా

[illegible]

### గద్దె దించేందుకు జనం సిద్ధం

[illegible]

# వైఎస్ కుటుంబం బీసీ వ్యతిరేకి

- బీసీల అణిచివేతే ఆ కుటుంబ నైజం
- బీసీ కుటుంబం ఆత్మహత్యపై జగన్ ఎందుకు స్పందించలేదు
- కేసును తప్పుదోవ పట్టించేందుకు పోలీసుల యత్నం
- కారకులపై 24 గంటల్లో చర్యలు తీసుకోవాలి
- లోకేష్‌ను ఓడించేందుకు రూ.500 కోట్లు పంపిన జగన్
- టీడీపీ నేత బుద్దా వెంకన్న ధ్వజం

అమరావతి (చైతన్యరథం): [illegible]

### బీసీలంటే చులకన

[illegible]



[illegible]

### డీజీపీని తొలగించాలి

[illegible]

### లోకేష్‌ను చూస్తే జగన్‌కు దడ

[illegible]

## ఎన్డీఏ కూటమిలో రెండో అతిపెద్ద పార్టీగా టీడీపీ

అమరావతి: [illegible]

# తనిఖీల పేరుతో వైసీపీ కుట్ర

- డ్రగ్స్ కేసును టీడీపీకి అంటగట్టే ప్రయత్నం
- కోడ్ పేరుతో పదేపదే లోకేష్ వాహన శ్రేణికి అడ్డంకులు
- అధికారపార్టీ నాయకులకు చెందిన వాహనాలను సైతం తనిఖీలు చేపట్టాలి
- డిమాండ్ చేసిన తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు



తిరుపతి (చైతన్యరథం): [illegible]

**గంజాయిని ప్రోత్సహిస్తున్న జగన్ రెడ్డి**

[illegible]

వైకాపా దేనికి సిద్ధం ఓడిపోవడానికా..!

## సిగ్గు లేకుండా సిద్ధం అంటూ వస్తున్నారు

- 32వ డివిజన్ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): [illegible]

## వైసీపీ అరాచక దోపిడీ పాలన నుండి కాకినాడను కాపాడుకుందాం



- కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు

కాకినాడ (చైతన్యరథం): [illegible]

## సంపదసృష్టి చేతకాక.. అప్పులు, పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్న జగన్‌రెడ్డి

- టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం): [illegible]

# గత ప్రభుత్వంలో అందరికి ఉపాధి అవకాశాలు కల్పించింది చంద్రబాబే

- సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు



[illegible]

## చంద్రబాబు సీఎం కావడం తథ్యం : వేగుళ్ళ

[illegible]



## బీసీల బతుకులు మారాలంటే చంద్రన్న సీఎం అవ్వాలి



- బీసీల పీకలు కోసే జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమి కొడతాం
- జయహో బీసీ నినాదంతో బీసీ సమస్యలపై ఐక్య పోరాటం చేస్తామన్న వీరంకి వెంకట గురుమూర్తి

[illegible]

# జగన్‌రెడ్డి తాబేదారుగా కడప డీఎస్పీ

- సుబ్బారావు వ్యక్తిగత కారణాలతోనే ఆత్మహత్య చేసుకున్నారని చెప్పడం నీచం
- పవిత్ర రంజాన్ మాసంలో అబద్ధాలు ఆడుతున్న కడప డీఎస్పీ షరీఫ్ ను ఆ అల్లా కూడా క్షమించడు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



[illegible]

# అభివృద్ధికి కేరాఫ్‌గా నియోజకవర్గాన్ని నిలుపుతా

- ఐదేళ్లుగా దోపిడీ, దౌర్జన్యాలు తప్ప అభివృద్ధి లేదు
- పాదయాత్రలో తెలుసుకున్న ప్రతి సమస్యనూ పరిష్కరిస్తా
- ఎన్నికల ప్రచారంలో వర్ల కుమార్ రాజా హామీ

[illegible]




Alert
మీ ఆస్తులు మీ పేరు మీదే
ఉన్నాయో లేదో
ప్రతి రోజూ చెక్ చేసుకోండి.
ఎందుకంటే..
ఈ కుటుంబానికి
వైసీపీ చేసిన
అన్యాయం
ఇంకెవరికీ
జరగకూడదు
పద్మావతి
సుబ్బారావు
మీ భూమి
భూమి రికార్డుల ప్రజా పోర్టల్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం - రెవెన్యూ శాఖ.
www.meebhoomi.ap.gov.in